ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 21.7.2025 సమయం :1810 గంటలు

ముఖ్యాంశాలు

1. పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.
2. న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అభిసంశనకు పార్లమెంట్ సభ్యులు లోక్ సభ స్పీకర్ కు ఒక వినతిప్రతం సమర్పించారు.
3. రాజకీయ చర్చల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని, రాజకీయ నాయకుల భాష దిగజారి పోతోందని రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.
4. తెలంగాణాలో వచ్చే రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించింది.

HOUSE – ADJOURNED

పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి. ఆపరేషన్ సిందూర్, తదితర అంశాలపై చర్చ చేపట్టాలని ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించడంతో లోక్ సభ రెండుసార్లు వాయిదా పడింది. అయితే మూడవ సారి సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, డిఎమ్.కె, సమాజ్ వాది పార్టీ తదితర ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు వెళ్ళి గందరగోళం సృష్టించారు. ఈ సమయంలో సభా ముందుగా నిర్ణయించిన ప్రకారం కార్యకలాపాలు ముగిసాక ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుందని సభాపతి ఓం బిర్లా తెలిపారు. అయినప్పటికీ సభలో గందరగోళం చెలరేగడంతో స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు. అంతకుముందు ఉదయం సభ సమావేశమైనప్పుడు 12 గంటల వరకు వాయిదా పడింది. అనంతరం సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డిఎమ్.కె. సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకువెళ్ళి గందరగోళం సృష్టించారు. కాగా, ఆపరేషన్ సిందూర్ పై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుందని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.

(సౌండ్ బైట్ రిజిజు)

అంతకుముందు లోక్ సభలో పెహల్గాం ఉగ్రదాడి మృతులకు, అలాగే ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన మృతులకు నివాళులర్పించారు.

NSD

జస్టిస్ వర్మ

జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులు ఈరోజు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఒక వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగంలో 124, 217, 218 అధికరణాల కింద మొత్తం 145 మంది లోక్ సభ సభ్యులు జస్టిస్ వర్మపై ప్రతిపాదించిన అభిశంసన తీర్మానంపై సంతకాలు చేశారు. బిజెపి, కాంగ్రెస్, టిడిపి, జెడియు, జె.డి.ఎస్, జనసేన పార్టీ, ఏజిపి, శివసేన శిండేవర్గం, సిపిఎమ్ కి చెందిన ఎమ్.పీలు సంతకాలు చేశారు.

బిజెపి ఎంపీలు అనురాగ్ సింగ్ ఠాకూర్, రవిశంకర్ ప్రసాద్, రాజీవ్ ప్రతాప్ రూఢీ, కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎన్.సి.పి సభ్యురాలు సుప్రియా శూలే మొదలైనవారు సంతకాలు చేసిన వారిలో వున్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో పెద్ద మొత్తంలో నగదు బయటపడిన ఘటనపై పార్లమెంట్ దర్యాప్తు జరపనుంది.

ఎన్.ఎస్.డి.

గుత్తా సుఖేందర్

రాజకీయాల్లో ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, రాజకీయ నాయకులు వాడే భాష ప్రజలకు ఆందోళన కలిగిస్తోందని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈరోజు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా నాయకులు స్వీయ అవలోకనం చేసుకొని, మరింత హుందాగా ప్రవర్తించాలని పిలుపునిచ్చారు. భవిష్య తరాలను దృష్టిలో పెట్టుకోవాలని, వ్యక్తుల కంటే వ్యవస్థలు ముఖ్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సుఖేందర్ రెడ్డి చెప్పారు. ప్రజలకు అన్ని ఉచితంగా పంపిణీ చేసే ప్రజాకర్షక పథకాల వల్ల రాష్ట్ర, జాతీయ ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయని, ఈ ఉచితాల సంస్కృతి పెరగడం ఆందోళనకరమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

పిటిసి నల్గొండ

AAIB

అహ్మదాబాద్ లో కూలిపోయిన ఎయిర్ ఇండియా విమానం ఘటనపై విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో – AAIB పారదర్శకంగా దర్యాప్తు చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సంబంధిత అంతర్జాతీయ నిపుణులు, ఇతర భాగస్వాములు అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలిపారు.

రాజ్యసభలో ఈరోజు ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ... ప్రాధమిక దర్యాప్తు ముగించి, సమర్పించడం జరిగిందని అన్నారు. నిజమేమిటో తెలుసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దర్యాప్తు మొత్తం పూర్తయితే వాస్తవం వెల్లడవుతుందని మంత్రి అన్నారు.

NSD

KHAMMAM

ఖమ్మంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 153 కోట్ల రూపాయలతో వ్యవసాయ మార్కెట్ నిర్మాణం జరుగుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈరోజు మంత్రి మార్కెట్ ను సందర్శించారు. ఖమ్మం నగరంలో త్రీ టౌన్ ప్రాంతంలో ఉన్న పాత మిర్చి మార్కెట్ ను తొలగించి అక్కడే 153 కోట్ల రూపాయల భారీ వ్యయంతో  నిర్మిస్తున్న ఆధునిక మార్కెట్ ను సందర్శించి, జరుగుతున్న పనులను పరిశీలించారు.

(బైట్)

పిటిసి ఖమ్మం

SIDDIPET:

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ రైతులకు ఎరువుల కష్టాలు మొదలయ్యాయని, యూరియా కోసం పాస్ పుస్తకాలు, లైన్ లో చెప్పులు పెట్టుకోవాలసిన దుస్థితి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. ఈరోజు గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్ రావు పాల్గొన్నారు.

పిటిసి సిద్ధిపేట

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

GO 49

కవ్వాల్ అటవీ సంరక్షణ పేరిట ఇచ్చిన జీవో 49ను వ్యతిరేకిస్తూ ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని ఆదివాసీ సంస్థ తుడుందెబ్బ ఇచ్చిన బంద్ పిలుపునకు సీపీఎం, సీపీఐ పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ఉట్నూర్ ఏజెన్సీలో ప్రాంతాల్లో స్వచ్ఛందంగా హోటళ్లు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూసి వేశారు.

పిటిసి మంచిర్యాల

జనగాం

రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ నెల 23న స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్ల నుండి ఆన్ ఆఫ్ పద్ధతిలో సాగు నీరు అందిస్తామని జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కడియం శ్రీహరి తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుతం రిజర్వాయర్లలో ఉన్న నీటి నిల్వలతో పంటలను కాపాడే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

పిటిసి జనగామ

సంగారెడ్డి – మహిళా సాధికారత (సౌండ్ బైట్)

మహిళా శక్తి సంబరాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం.. సరికొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తున్నట్లు ఏపీ డి జంగారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సంగారెడ్డిలో మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహణ చేపట్టినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో పంటసాగులో ఉపయోగపడే డ్రోన్ లపై శిక్షణ ఇచ్చి ప్రధానమంత్రి ప్రశంసలు అందుకున్నారని ఏపీడి జంగారెడ్డి ఆకాశవాణికి తెలిపారు.

(సౌండ్ బైట్ జంగారెడ్డి)

పిటిసి సంగారెడ్డి

బి.ఆర్.ఎస్

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం మాఫియా ఒత్తిడికి లొంగి స్థానిక కల్లు కాంపౌండ్లు మూసివేస్తోందని మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ నాయకుడు వి.శ్రీనివాస గౌడ్ ఆరోపించారు. తమ నిర్ణయాన్ని సమర్థించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్తీ కల్లు అమ్ముతున్నారన్న అసత్య వార్తలు ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు. హైదరాబాద్ లో బి.ఆర్.ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... ఓ.ఆర్.ఆర్ ప్రాంతంలో కల్లు కాంపౌండ్లు మూసివేసేందుకు, కల్లు అమ్మకాలను నిషేధించేందుకు చేసే ఎటువంటి ప్రయత్నాన్నైనా గట్టిగా ప్రతిఘటిస్తామని చెప్పారు.

శంకర్

వెదర్

తెలంగాణాలో అనేక జిల్లాల్లో రానున్న 48 గంటల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. అనేక జిల్లాల్లో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. అదిలాబాద్, కొమరంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో రేపు కూడా ఇదేమాదిరి వాతావరణం కొనసాగుతుందని హెచ్చరించింది. రానున్న ఐదు రోజుల్లో కూడా తెలంగాణాలో భారీ వర్షాలు కురుస్తాయి.

పి.ఎన్

అడ్వైజరీ

హైదరాబాద్ నగరంలో ఈ సాయంత్రం భారీ వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడతాయని హైదరాబాద్ నగర పోలీసులు హెచ్చరించారు. భారీ వర్షం కురిసేటప్పుడు ప్రజలు ఇళ్లలో వుండాలని, అనవసర ప్రయాణాలు చేయరాదని, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచి వుండే ప్రాంతాల నుంచి దూరంగా వుండాలని సూచించారు.

పిఎన్

జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుండి భారీగా వరద నీరు వస్తోందని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు 1.15 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 19 క్రస్ట్ గేట్లను ఎత్తి 74.081 క్యూసెక్కుల నీటిని జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 29. 464 క్యూసెక్కుల నీటిని, కోయిల్ సాగర్ కు 315 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750 క్యూసెక్కులు వదులుతున్నారు.

పిటిసి జోగులాంబ గద్వాల్

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**WEATHER:** The Hyderabad Meteorological Centre has forecast heavy to very heavy rainfall at isolated places across several districts of Telangana over the next 48 hours. In its daily weather bulletin issued today, the Met Centre said many districts are likely to receive heavy to very heavy rain during the next 24 hours. Tomorrow similar conditions are expected to persist in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Peddapalli, Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Mahabubabad, Warangal, and Hanamkonda districts. Heavy rainfall is also likely at isolated places across Telangana during next five days. Southwest monsoon is currently normal over Telangana. Rainfall was recorded at a few places in State during last 24 hours, the report added.PN10

**GUTHA SUKENDER:** Telangana Legislative Council Chairman Gutha Sukender Reddy expressed serious concern over the declining standards of political

discourse, as the language used by political leaders is increasingly distressing the public. Speaking to the media at his camp office in Nalgonda today, the Council Chairman urged leaders across party lines to introspect and adopt a more dignified tone. He cautioned leaders should be mindful of future generations and added systems matter more than individuals. He also found fault with the growing culture of populist welfare schemes, stating that “freebies are damaging the State and national economy. He said such policies are creating a dependency mindset and eroding the work ethic among people, particularly in Telangana, pointing to the influx of labourers from States like Bihar and Chhattisgarh. PTC/NLG 11

**JUSTICE VERMA**: Members of Parliament today submitted a memorandum to the Lok Sabha Speaker Om Birla to remove Justice Yashwant Varma. A total of 145 Lok Sabha members have signed impeachment motion against Justice Verma under Articles 124, 217, and 218 of the Constitution. MPs from various parties, including from BJP, Congress, TDP, JDU, JD(S), Jan Sena Party, AGP, Shiv Sena (Shinde) and CPM signed the memorandum. The signatories of the memorandum include BJP MPs Anurag Singh Thakur, Ravi Shankar Prasad and Rajiv Pratap Rudy, Congress MP and Leader of the Opposition Rahul Gandhi and Supriya Sule of NCP-SCP among others. The parliament will inquire into the matter related to the recovery of cash at the residence of Justice Yashwant Varma.NSD 10

**RS-OATH & TRIBUTES:** Rajya Sabha Chairman Jagdeep Dhankhar today administered oath to two elected and three nominated Members of Upper House of Parliament. The two elected Members are Birendra Prasad Baishya of AGP and Kanad Purkayastha of BJP from Assam. Nominated Members are Dr Meenakshi Jain, C Sadanandan Master and Harsh Vardhan Shringla. The Rajya Sabha also paid tributes to seven of its former Members who passed away recently. NSD 6

**GO 49:** A strike called by tribals in Adilabad district today remained peaceful. The strike was against GO 49, issued by Centre for Kaval Forest Conservation. A bandh was observed across Adilabad, Asifabad, and Utnoor agency areas of the district. Left parties, including the CPI and CPM extended their support to the strike. TSRTC bus services were affected in some places as protesters blocked buses from leaving depots. Several hotels, business establishments remained closed while educational institutions voluntarily closed in support of the agitation. Police said no untoward incidents were reported from any part of the region. PTC/MNL8

**ADVISORY:** The Hyderabad City Police has issued a weather alert warning of severe storms accompanied by heavy rainfall and intense thunderstorms across the city this evening. Authorities have urged citizens to stay indoors during heavy showers and avoid unnecessary travel. Motorists are advised to drive cautiously and steer clear of low-lying or waterlogged areas. The police requested residents to follow traffic advisories and cooperate with authorities during the inclement weather. For emergency assistance, citizens can dial 100 or 112. PN 7

**BRS:** BRS Former Minister V Srinivas Goud accused Congress government of yielding to pressure from liquor mafia and conspiring to shut down traditional toddy compounds within Outer Ring Road (ORR) region of Hyderabad. He alleged State government was spreading false reports about adulterated toddy to justify a ban and push liquor sales. Speaking at BRS party headquarters Telangana Bhavan Hyderabad today, Srinivas Goud warned that any attempt to close toddy compounds or ban toddy sales within ORR area would be fiercely resisted.He said such a move would threaten livelihoods of at least 10 communities dependent on toddy tapping. He also pointed out that toddy and Neera are not only traditional beverages but also provide employment for many. SHANKAR_10

**<u>PM - MONSOON SESSION:</u>** Prime Minister Narendra Modi hoped that Monsoon Session of Parliament will be productive and filled with enriching discussions, which will strengthen the country's democracy. Addressing the media before beginning of Monsoon Session of the Parliament today, Modi said, the session stands as a proud moment for the nation, a true celebration of our collective achievements. The Prime Minister requested all the party MPs to cooperate in the smooth functioning of the Monsoon Session beginning today. **(S/B - Narendra Modi)**The Prime Minister said, the world has witnessed strength of India's military power in Operation Sindoor, and added Indian soldiers achieved their objective with 100 per cent success, demolishing the masterminds behind terrorism in their hideouts. (ONLY URDU) NSD 11

**<u>LS – ADJOURN:</u>** The Lok Sabha has been adjourned twice today. The opposition members were demanding discussion on Operation Sindoor. As the House met after the second adjournment at 2 PM, opposition parties including Congress, DMK, Samajwadi Party and others started sloganeering. The Presiding Officer urged protesting members to allow the House to function saying that the government is ready for discussion. As the noisy scene prevailed, the Chair adjourned the House **till 4 PM.** Earlier, the House witnessed two adjournments. Earlier, the Lower House paid tributes to the victims of the Pahalgam terrorist attack and the people who lost their lives in the Air India AI-171 plane crash. **(WILL BE REVISED) NSD 10**

**<u>AAIB:</u>** Union Civil Aviation Minister Ram Mohan Naidu has said that Aircraft Accident Investigation Bureau AAIB is carrying out investigation on the AI-171 plane crash in a transparent manner. Naidu said the process is being conducted strictly according to international standards, with the involvement of relevant international experts and stakeholders. Replying to supplementaries during Question Hour in Rajya Sabha today, the minister said, the initial phase of the

investigation has been completed and a preliminary report has been submitted. The Minister said, Government wants to stand by truth and that will only be revealed when the investigation is complete. NSD 9

**HEADLINES**

1. Both houses of Parliament have been adjourned till tomorrow. Lok Sabha, adjourned amid ruckus by the opposition parties over the various issues.
2. Members of Parliament submits a memorandum to the Lok Sabha Speaker Om Birla to remove Justice Yashwant Varma.
3. Telangana Legislative Council Chairman Gutha Sukender Reddy express concern over the declining standards of political discourse, as the language used by political leaders is increasingly distressing the public.
4. Hyderabad Meteorological Centre forecasts heavy to very heavy rainfall at isolated places across several districts of Telangana over the next 48 hours.

**ORDER**

HOUSE ADJOURED - PM MONSOON SESSION — RS OATH AND TRIBUTES - JUSTICE VARMA -

**BREAK**

GO 49 - GUTHA SUKHENDER – AAIB – WEATHER – ADVISORY – BRS – OTHER ITEMS IF ANY….

**HOUSE ADJOURNED**:Both houses of Parliament have been adjourned till tomorrow. Lok Sabha, adjourned amid ruckus by the opposition parties over the various issues. The opposition members were demanding immediate discussion on the Pahalgam terror attack and Operation Sindoor. As the House met after the third adjournment at 4 PM, opposition parties including Congress, DMK, Samajwadi Party and others started sloganeering. The Presiding Officer urged the protesting members to allow the House to function saying that the government is ready for discussion and the listed legislations should be taken up. As the noisy scene prevailed, the Chair adjourned the House till tomorrow. Earlier, the House witnessed three adjournments. When the House met after the first adjournment at 12 noon, the opposition members from Congress, SP, DMK and others continued with their sloganeering and trooped into the well. The Presiding Officer repeatedly appealed to the opposition members to take their seats and participate in the Zero Hour. Parliamentary Affairs Minister Kiren Rijiju said, the government is ready for discussion**. (Byte - Kiren Rijiju)** Earlier, the Lower House paid tributes to the victims of the Pahalgam terrorist attack and the people who lost their lives in the Air India AI-171 plane crash. NSD